ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది: ఎమ్మెల్సీ



రాజయ్య దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి

పాపన్నపేట, జూన్ 28: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం రాజయ్య ఉద్యోగ విరమణ అభినందన సభను శుక్రవారం లక్ష్మీ నగర్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి కృష్ణ, మాసపత్రిక సంపాదక సభ్యుడు వెంకట్ రామ్‌రెడ్డి, ఎల్లాపూర్ మాజీ సర్పంచ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల రిటైర్డ్ విద్యాధికారులు మోహన్ రాజ్, నర్సింహచారి, కాంప్లెక్స్ పాఠశాలల హెచ్ఎంలు ప్రతాప్‌రెడ్డి, మహేశ్వర్, శ్రీనివాస్‌రావు, మాలతి, పాల్గొన్నారు.

రామాయంపేటలో..

రామాయంపేట, జూన్ 28: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని డీఈవో రాధాకిషన్ అన్నారు. రామాయంపేటలో సరాఫ్ ఇంద్రసేనాచారి ఉద్యోగ విరమణకు విచ్చేసిన డీఈవో జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో నీలకంఠం, జిల్లా ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ సుదర్శనమూర్తి, తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేశ్, టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు ప్రణీత్ కుమార్, జిల్లా కార్యదర్శి ఐలయ్య తదితరులున్నారు.

జేటీసీపై దాడికి నిరసనగా పెన్ డౌన్, నిరసన

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 28: హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేశ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ మెదక్ ఆర్టీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉద్యోగులు పెన్‌డౌన్ నిర్వహించారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

నల్ల బ్యాడ్జీలు ధరించిన నిరసన చేస్తున్న ఆర్టీవో వెంకటస్వామి, సిబ్బంది

అభివృద్ధికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు



ఎంపీపీ పురం నవనీతరవి ముదిరాజ్‌ను సన్మానిస్తున్న సిబ్బంది, తదితరులు

- ఎంపీపీ నవనీతారవి ముదిరాజ్

మనోహరాబాద్, జూన్ 28: ఐదేండ్లలో మనోహరాబాద్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని ఎంపీపీ పురం నవనీతా రవి ముదిరాజ్ అన్నారు. మనోహరాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులను సన్మానించి, సత్కరించా రు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, మండల వైద్యాధికారి వికాస్, డిప్యూటీ తహసీల్దార్ కౌశిక్‌రెడ్డి, ఏవో స్రవంతి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, కోఆప్షన్ మెంబర్ మున్వర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలల ప్రవేశాలకు 15 మంది ఎంపిక

క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 28: తెలంగాణ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు 15 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజు తెలిపారు. ఈ ఎంపికలను శుక్రవారం ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 80 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 8 మంది బాలురు, ఏడుగురు బాలికలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. జూలై 8, 9వ తేదీల్లో హైదరాబాద్‌లోని హకీంపేట క్రీడా పాఠశాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. ఎంపికల్లో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస్, పీడీలు మాధవరెడ్డి, వినోద్, నరేశ్, దేవేందర్‌రెడ్డి, రవి, శ్యామ్, సత్యనారాయణ, రాజేందర్ పాల్గొన్నారు.

ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దు

నిజాంపేట, రామాయంపేటలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో

రామాయంపేట, జూన్ 28: ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దని, వెంటనే పరిష్కరించాలని మెదక్ ఆర్డీవో రమాదేవి తెలిపారు. శుక్రవారం రామాయంపేటకు విచ్చేసిన ఆర్డీవో ముందుగా మెదక్-ఎల్కతుర్తి రోడ్డు పనులను పరిశీలించి, రికార్డులు చూశారు. అనంతరం సిబ్బందితో సమావేశమై పలు సూచనలు సలహాలిచ్చారు. ధరణి, ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండవద్దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజినీకుమారి, ఆర్ఐ.రాజు, సిబ్బంది ఉన్నారు.

తహసీల్ కార్యాలయంలో ఆర్డీవో సందర్శన

నిజాంపేట, జూన్ 28: నిజాంపేటలోని తహసీల్ కార్యాలయాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి శుక్రవారం సందర్శించి, భూ రికార్డులను పరిశీలించారు. ధరణి ద్వారా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సురేశ్‌కుమార్‌కు ఆదేశించారు. సకాలంలో కులం, ఆదాయం సర్టిఫికెట్లు అందజేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రమేశ్, శ్రీకాంత్, రాజలింగం, నాగమణి, రవి, సత్యనారాయణ ఉన్నారు.

అకారణంగా రైస్‌మిల్‌ను సీజ్ చేశారు

నర్సాపూర్, జూన్ 28: ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే తన రైస్‌మిల్‌కు సివిల్ సప్లై అధికారులు తాళం వేశారని పెద్దచింతకుంటలోని శ్రీమహాలక్ష్మి బిన్ని రైస్‌మిల్ యజమాని నోముల పాండురంగం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2011 నుంచి సీఎంఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కొన్ని కారణాలతో తనపై కేసు నమోదు చేసి జైలుకు పంపించారన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేయాలన్న ఉద్దేశం తనకు లేదన్నారు. అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఈ ఏడాది మార్చి 12న రైస్‌మిల్ గేట్‌కు తాళం వేసి, మనోవేదనకు గురిచేశారన్నారు. దీనిపై కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి తనకు న్యాయం చేయాలని నోముల పాండురంగం కోరారు.

భద్రత కోసమే తాళమేశాం

రైస్‌మిల్ గోదాంలో ప్రభుత్వానికి సంబంధించిన ప్యాడీ ఉన్నందున ధాన్యానికి భద్రత కల్పించడానికే రైస్‌మిల్‌కు తాళాలు వేశాం. షట్టర్లు క్లోజ్ చేసి సీల్ వేసే పరిస్థితి అక్కడ లేదు. ఈ సమయంలో రైస్‌మిల్ యజమాని కస్టడీలో ఉన్నారు. స్థానిక డీటీ, ఆర్ఐలు ధాన్యానికి కాపలాగా ఓ వ్యక్తిని నియమించారు. గోదాంలో ఉన్న బియ్యం పురుగు పట్టి పాడైపోతాయని బియ్యాన్ని తరలించాం. ఈ బియ్యానికి సంబంధించి ప్రతిదీ రికార్డు ఉంది. **– బ్రహ్మారావు, డీసీఎస్‌వో, మెదక్**

మంచి పనులే గుర్తింపునిస్తాయి

- **శివ్వంపేట సర్వసభ్య సమావేశంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

శివ్వంపేట, జూన్ 28: ప్రజాప్రతినిధులుగా చేసిన మంచి పనులే రాజకీయంగా గుర్తింపునిస్తాయని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం శివ్వంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపీటీసీలకు జూలై 4న పాలన ముగుస్తుందని, ఐదేండ్లుగా పదవిలో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించారని అభినందించారు. కల్లూరి హరికృష్ణ రెండుసార్లు ఎంపీపీగా పదవి చేపట్టి అన్నిశాఖల అధికారులతో సమన్వయంగా పనిచేసి మండల అభివృద్ధికి పనిచేశారన్నారు. ఉత్తమ ఎంపీపీగా అవార్డుతో పాటు ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా హరికృష్ణ పేరు సంపాదించారని ప్రశంసించారు. పదవీకాలం ముగిసినా ప్రజలకు అందుబాటులో ఉండాలని, తనవంతు సహకారం అందిస్తానన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు అందజేయాలని, అంగన్‌వాడీ స్కూళ్లల్లో విద్యుత్, మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్, ఎంపీటీసీలకు సన్మానించి, మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీడీవో నాగేశ్వర్‌గుప్తా, ఎంఈవో బుచ్యానాయక్, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ రాధికాలక్ష్మి, మిషన్ భగీరథ డీఈ ప్రవీణ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కిషన్, కోఆప్షన్ సభ్యులు లాయక్, ఎంపీటీసీలు ఆకుల ఇందిర, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, నువ్వుల దశరథ్, గోవిందర్‌నాయక్, లక్ష్మీలక్ష్మణ్, ఏవో లావణ్య, డాక్టర్ సాయిసౌమ్య, విద్యుత్ ఏఈ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



శివ్వంపేట: ఎంపీపీతో పాటు ఎంపీటీసీలను సన్మానిస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

కౌడిపల్లి: పదవీకాలం ముగియడంతో సర్పంచులకు, ఎంపిటిసిలకు సన్మానసభలో ఎమ్మెల్యే సునీతారెడ్డి

స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేయాలి

కౌడిపల్లి, జూన్28: గ్రామాల్లో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించే దిశగా పని చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీపీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలకు పేర్లు మారుస్తూ అమలు చేయడం సంతోషకరమన్నారు. గ్రామాల్లో 24 గంటల కరెంట్ రైతులకు అందుతుందా, అంగన్‌వాడీ సరుకులు సక్రమంగా అందుతున్నాయా, అన్న విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐదేళ్లలో ప్రజల సమస్యలపై పోరాడి పరిష్కరించేందుకు కృషి చేశారాన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజు, జడ్పీటీసీ కవిత, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలి

మెదక్ మున్సిపాలిటీ: డీఈవో రాధాకిషన్‌కు వినతిపత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

రామాయంపేట: జిల్లా విద్యాధికారి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 28: జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో అత్యధికంగా ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖాధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారంటూ శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, రాందాస్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేశారు. అనంతరం డీఈవో రాధాకిషన్ దిష్టి బొమ్మను దహనం చేయడానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్, నాయకులు విజ్జన్, నిఖిల్, కార్తికేయ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అత్యధిక ఫీజులు వసూళ్లు, పుస్తకాలు, నోట్‌బుక్స్ విక్రయిస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విద్యారంగం గురించి నేటికీ ఒక్క మాట మాట్లాడలేదని, ఇలాంటి సీఎం రావడం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్నారు.

విద్యారంగంలో దందాలను పట్టించుకోవాలి

విద్యారంగంలో జరుగుతున్న దందాలపై జిల్లా విద్యాశాఖాధికారులు, ప్రైవేట్ విద్యారంగ సంస్థల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మెదక్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ జీవో ప్రతులను దగ్ధం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు బాలరాజ్, నాయకులు రాహుల్, గోపాల్‌నాయక్, యాదగిరి, రవి, ప్రభాకర్, అశోక్, కిరణ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఉపాధ్యాయ బదిలీలు, ఉద్యోగోన్నతుల్లోని సమస్యలను పరిష్కరించాలంటూ తపస్ ఆధ్వర్యంలో డీఈవో రాధాకిషన్‌కు వినతి పత్రం అందజేశారు. తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా నాయకులు మాధవరెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్, సతీశ్, సురేందర్ ప్రశాంత, లక్ష్మి ఉన్నారు.

రామాయంపేటలో.

రామాయంపేట, జూన్ 28: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శ్రీకాంత్ విమర్శించారు. రామాయంపేటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో మెదక్ చౌరస్తా నుంచి సిద్దిపేట చౌరస్తా వరకు ర్యాలీ తీశారు. అనంతరం బస్టాండు ఎదుట రాస్తారోకో నిర్వహించి, డీఈవో దిష్టిబొమ్మను దహనం చేశారు. సంపత్ భాను, అఖిల్, అక్షయ్, భిక్షపతి ఉన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత

విద్యార్థులకు స్టేషనరీ, నోట్‌బుక్కులు, పలకలు, పెన్నులను చెన్నయ్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి చెందిన మౌనిశ్‌రెడ్డి, సాయి, అశ్విన్ శుక్రవారం అందజేశారు. మండలంలోని ఝాన్సీ లింగాపూర్, చిన్నశంకరంపేట మండలం కాజాపూర్‌లోని గిరిజన తండాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంఘసేవకుడు, సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు ధరావత్ శివ ఆధ్వర్యంలో అందజేశారు. ఆయనతో సాయిగౌడ్, అరుణ్ ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య

చిన్నశంకరంపేట,జూన్28: ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రిన్సిపాల్ నాగేందర్ తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో అధ్యాపకుడు వేణుమాధవ్ తదితరులు ఉన్నారు.

ఈపాస్ ద్వారా ఎరువులు, విత్తనాలు విక్రయించాలి

- **ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన**
- **జిల్లా వ్యవసాయ శాఖాధికారి గోవింద్**

తూప్రాన్, జూన్ 28: మండలంలోని మల్కాపూర్‌లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు జిల్లా వ్యవసాయ శాఖాధికారి గోవింద్, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త రవికుమార్, ఉద్యానవన శాఖ అధికారి నర్సయ్య అవగాహన కల్పించారు. హాజరయ్యారు. ఎరువుల ప్రాముఖ్యత, సేంద్రియ ఎరువులో కర్బనం పెంపొందించడం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, పంటల్లో అధిక దిగుబడి సాధించడానికి మెళకువలను రైతులకు వివరించారు. డ్రిప్పు, స్ప్రింక్లర్లు, కూరగాయల నారు, సబ్సిడీపై ఉన్నాయని తెలిపారు. ఆయిల్ ఫామ్, ఖర్జూర ప్రాముఖ్యతలు వివరించారు. అల్లాపూర్, యావాపూర్ గ్రామాల్లో జీలుగ, పత్తి, వరి నారు మడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీఏ సంధ్యారాణి, ఏవో గంగమల్లు, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఉద్యాన శాఖ అధికారి రచన, ఏఈవో సంతోష్ కుమార్, సింధు, కార్యదర్శి అరుణ, రైతులు పాల్గొన్నారు.

తూప్రాన్: మల్కాపూర్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి గోవింద్



మెదక్ రూరల్: ఈ పాస్ మిషిన్, ఎరువులు ,విత్తనాల రిజిస్ట్రర్లను పరిశీస్తున్న ఏవో, పీఏసీఎస్ చైర్మన్

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు

పెద్దశంకరంపేట,జూన్28: రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని వ్యవసాయాధికారి యాదగిరి అన్నారు. శుక్రవారం మండలంలోని చీలపల్లి, భూర్గుపల్లి గ్రామాల్లో నాడుమడులు పరిశీలించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో మమత, సుభాశ్ తదితరులున్నారు.

నిర్ణయించిన ధరలకే విక్రయించాలి

మెదక్‌రూరల్, జూన్ 28: ఈ పాస్ ద్వారానే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని పీఏసీఎస్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి, ఏవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లాకేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం, పలు ఫర్టిలైజర్‌లలో తనిఖీ చేశారు. ఏ వో పీఏసీఎస్ చైర్మన్, ఎరువులు,విత్తనలు రిజిస్ట్రర్లను పరిశీంచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. డీలర్లం దరూ విత్తనాలు, ఎరువులను రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలన్నారు. ప్రతి లైసన్సుదారుడి వద్ద కచ్చితంగా ఈ పాస్ మిషిన్ ఉండాలన్నారు. వారివెంట ఏఈవో సందీప్, సీఈవో సాయికుమార్, పెంటయ్య, సంతోశ్ తదితరులు ఉన్నారు

నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

నర్సాపూర్, జూన్ 28: విత్తన దుకాణదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏవో దీపిక హెచ్చరించారు. శుక్రవారం నర్సాపూర్‌లోని ఫర్టిలైజర్లు, సొసైటీని ఏవో తనిఖీ చేశారు. నాణ్యత గల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని సూచించారు. డీలర్లు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ వారికి రిపోర్టులు అందజేయాలని ఆదేశించారు.

రసాయనాల వినియోగం తగ్గించాలి

చిన్నశంకరంపేట,జూన్28: రైతులు రసాయనాల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని ఏవో లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేటలోని నారుమడిని పరిశీలించారు. ఎర్రగా ఉన్న నారుమడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండుల వివరాలు సూచించారు.

పచ్చిరొట్టతో పెరగనున్న భూసారం

వెల్దుర్తి, జూన్ 28. పచ్చిరొట్ట సాగుతో భూసారం పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారిణి ఝాన్సీ అన్నారు. శుక్రవారం మాసాయిపేటలో పచ్చిరొట్ట జీలుగ సాగును ఏఈవో రజిత, రైతు సుధాకర్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ సాగులో జీలుగ వేర్లు గాలిలోని నత్రజనిని గ్రహించి భూమిలో నిల్వ చేస్తాయని, సాగు అనంతరం దున్నివేయడం వలన నేలకు సహజ స్థితిలో నత్రజని చేకూరుతుందని అన్నారు. వెల్దుర్తిలో ఏఈవో వందన జీలుగ సాగును రైతులతో కలిసి పరిశీలించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

చిలిపిచెడ్: గౌతాపూర్‌లో మురుగు కాల్వను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఆనంద్, ఎంపీవో, కార్యదర్శి

చిన్నశంకరంపే పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి శ్రీరాం

నిజాంపేట: నీటి నిల్వలను తొలిగించాలని గ్రామస్తులకు సూచిస్తున్న గ్రామ ప్రత్యేకాధికారి రాజేందర్

- జిల్లా వైద్యాధికారి శ్రీరాం

చిన్నశంకరంపేట, జూన్ 28: వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి శ్రీరాం సూచించారు. శుక్రవారం ఆయన చిన్నశంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డయేరియా వంటి విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందని, ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే, ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. పాముకాటు, కుక్కకాటు వ్యాక్సిన్‌లతో పాటు అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నవీన్, మెడికల్ ఆఫీసర్ సాయిసింధు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రతలు తీసుకోవాలి

చిలిపిచెడ్, జూన్ 28: వానకాలంలో సీజనల్ వ్యాధులపై జాగ్రతగా ఉండాలని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని గౌతాపూర్, గన్యాతండా, టోప్యా తండా గ్రామాల్లో పారిశుధ్య పరిశీలించారు. అనంతరం గ్రామ కార్యదర్శిలతో కలిసి గ్రామాల్లో తిరుగుతూ మురుగు నీరు పారబోశారు. చెత్తను కుండిలో వేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. మురుగు కాల్వలో ఆయిల్‌బాల్స్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో శరత్‌రెడ్డి, గ్రామ కార్యదర్శులు, కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నీటి నిల్వలను తొలగించాలి

నిజాంపేట,జూన్28: దోమల పెరుగుదలకు ఆశ్రయాలుగా ఉన్నా నీటి నిల్వలను పూర్తిగా తొలిగించాలని గ్రామ ప్రత్యేకాధికారి రాజేందర్ అన్నారు. శుక్రవారం నందిగామలో డ్రై డే ఫ్రైడేలో భాగంగా గ్రామంలో పర్యటిస్తూ నీటి నిల్వలను పంచాయతీ కార్మికులతో తొలిగింపజేశారు. ఆయనతో మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి, పంచాయతీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్, అంగన్‌వాడీ కార్యకర్తలు రామలక్ష్మి, సీతారామలక్ష్మి ఉన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

కొల్చారం, జూన్ 28: కొల్చారం మండలంలోని కొంగోడ్, అంసాన్‌పల్లి, సంగాయిపేట్ గ్రామ పంచాయితీల్లో పారిశుధ్యం, డ్రై డే పనులను ఎంపీడీవో లక్ష్మీనర్సింహులు పరిశీలించారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సౌజన్య, పోచయ్య, నాగరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త తీసుకోండి

నర్సాపూర్,జూన్28: వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌యన్‌సి హాస్పటల్ చింతల్ వైద్యుడు డా.ఏ.గోపి వెల్లడించారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని వైష్ణవి జూనియర్ కళాశాలలో సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ వోసీ అందజేత

వెల్దుర్తి, జూన్ 28: మండలంలోని మన్నెవారి జలాల్‌పూర్ గ్రామానికి చెందిన బాలిక గాయత్రి తీవ్ర అనారోగ్యంతో నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. బాలిక చికిత్స నిమిత్తం ముందస్తుగా రూ.60 వేల ఎల్‌వోసీని పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి శుక్రవారం నర్సాపూర్‌లోని తన కార్యాలయంలో గ్రామ ఎంపీటీసీ భాస్కర్‌గౌడ్‌కు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేశ్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, నాయకులు నరేందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మల్లేశం, నర్సింహారెడ్డి, శంకరయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలి

నర్సాపూర్, జూన్ 28: చిప్పల్‌తుర్తి సమీపంలోని కేజీబీవీలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్వేత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్హత 7వ తరగతి కలిగి వంట పనిలో అనుభవం గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు నర్సాపూర్ మండలానికి చెందిన వారై ఉండాలని, జీతం రూ.9500 ఉంటుందని తెలిపారు. మోడల్ స్కూల్‌కు అనుబంధంగా ఉన్న బాలికల హాస్టల్‌లోనూ అసిస్టెంట్ కుక్‌గా పనిచేసేందుకు ఇద్దరు కావాలని, వీరి విద్యార్హత 7వ తరగతి, వంటలో అనుభవం కలిగి ఉండాలని సూచించారు. జీతం నెలకు రూ.6500 ఉంటుందని తెలిపారు. దరఖాస్తులు ఈ నెల 29 నుంచి జూలై 2వ తేదీ వరకు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

'నీట్'ను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలి

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 28: నీట్ పరీక్ష నిర్వ